# స్వర్ణాంధ్ర కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం




నరసాపురం, సెప్టెంబర్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :నరసాపురం మండలం సీతారాంపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం ఎంసీఏ, ఎంబీఏ, బిసిఏ, బిబిఏ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి సత్యనారాయణ (కేవిఎస్) ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ తమ లక్ష్యాలను నిర్దేశించుకుని ఇష్టపడి చదివితే మంచి ఉద్యోగాలు సాధించవచ్చుని అన్నారు. ట్రెజరర్ త్రినాథ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి భవిష్యత్తును సాధించాలని అన్నారు.కళాశాల డైరక్టర్ శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపిచంద్. ఎంసీఏ విభాగాదిపతి ఎ.ఎన్. ఎల్ కుమార్,. బీసీఏ విభాగాధిపతి రామచంద్ర రావు, బీబీఏ విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, ఎంబీఏ విభాగ్యపతి ఇంచార్జ్ డాక్టర్ ఎన్ జి ఎస్ ప్రసాద్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


WELCOME TO
for


PARENTS
for


WELCOME TO




WELCOME TO


WELCOME TO
for
MOUS)